## పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలు, డ్రోన్‌లతో నిఘా

ఏలూరు-నవభూమి : దేశవ్యాప్తంగా నిర్వహించిన నీట్%-%యూజీ పరీక్ష పటిష్ఠ బందోబస్త్ నడుమ ఆదివారం ఉమ్మడి పశ్చిమ జిల్లాలో ప్రశాంతంగా ముగిసింది. ఏలూరు జిల్లా ఏలూరులో మూడు కేంద్రాలు, గోపన్నపాలెంలో మరో రెండు కేంద్రాల్లో జరిగిన పరీక్షలకు మొత్తం 1,200 మంది విద్యార్థులు దరఖాస్తుచేసుకోగా, వీరిలో 1,162మంది హాజరయ్యారు. ఏలూరు సుబ్బమ్మదేవి మున్సిపల్ హైస్కూలు కేంద్రానికి 240 మందికి 234మంది, ప్రభుత్వ జూనియర్ కళాశాలకు 240మందికి 232, కస్తూరిబా బాలికోన్నత పాఠశాలకు 360మందికి 347, గోపన్నపాలెం కేంద్రీయ విద్యాలయకు 240మందికి 235, ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు 120మందికి 114మంది హాజరయ్యారు. ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు నమోదుకాలేదని నీట్%-%యూజీ సిటీ కో%-%ఆర్డినేటర్, కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్ బి.ఎస్.మీనా తెలిపారు. పరీక్ష ముగిసిన అనంతరం జవాబు పత్రాలను గోపన్నపాలెంలోని కేంద్రీయ విద్యాలయకు చేర్చి, ప్యాక్ చేసి సీల్ వేసిన అనంతరం సాయుధ పోలీసు బందోబస్తు నడుమ స్పీడ్‌పోస్టులో తరలించారు. పరీక్ష కేంద్రాలను డీఆర్వో, ఏలూరు డీఎస్పీ, డీఈవో, ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్, తదితరులు సందర్శించారు. నీట్%-%యూజీకి జిల్లా నోడల్ అ?ధికారిగా కలెక్టర్ వెట్రిసెల్వి వ్యవహరించారు.



జిల్లాలోని ఐదు కేంద్రాల వద్ద జిల్లా ఎస్పీ కేపీఎస్ కిశోర్ పర్యవేక్షణలో పోలీసులు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు.

## విస్తృతంగా చారిటబుల్ ట్రస్ట్ సేవా కార్యక్రమాలు

**తాగునీరు, మజ్జిగ సరఫరా కేంద్రాలు ఏర్పాటు**

**తనకున్న దాంట్లోనే నలుగురికి సహాయం చేస్తూ దూసుకుపోతున్న హెూప్ ట్రీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ యలవర్తి నాగ సురేష్**






**దెందులూరు మే 5 నవభూమి** :తాను జన్మించిన తన సొంత గ్రామంతో పాటు తన మండల నియోజకవర్గంలో ప్రజలందరూ బాగుండాలని ఆరోగ్యంగా ఉండాలని ఆకలితో వృద్ధులు ఉండకూడదనే ఉద్దేశంతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చక్కగా ముందుకు వెళ్లాలని ఉద్దేశంతో తనకున్న దాంట్లోనే నలుగురికి సహాయం చేస్తూ దెందులూరు మండలం సత్యనారాయణపురం గ్రామానికి చెందిన హైదరాబాదులో ఉద్యోగం చేస్తున్న హెూప్ ట్రీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ యలవర్తి నాగ సురేష్ సేవా కార్యక్రమాలు చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. వేసవికాలం వచ్చిందంటే దెందులూరు సత్యనారాయణపురం జాతీయ రహదారి వద్ద వాహనదారులకు బాట సారులకు ప్రజలకు మినరల్ కూలింగ్ వాటర్ తో పాటు మజ్జిగను కేంద్రాలను ఏర్పాటు చేసి త్రాగునీరు మజ్జిగ అందిస్తున్నారు. వీరితోపాటు సత్యనారాయణపురం శివారు గ్రామాల్లో ఉన్న వృద్ధులకు సుమారు రోజుకు 30 మంది వరకు భోజనాలను స్వయంగా వృద్ధులకు అందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. దీంతోపాటు విద్యా వైద్య సేవా కార్యక్రమాలు చేస్తూ హెూప్ ట్రీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ యలవర్తి నాగ సురేష్ నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తూ ఉన్నారు.

## గుండుగోలనులో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ కళ్యాణ మహెూత్సవం



**దెందులూరు మే 5 నవభూమి** :జిల్లాలోని పేరుపొందిన భీమడోలు మండలం గుండుగోలు గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయం లో చాంద్రమాన శ్రీ విశ్వ నామ సంవత్సర విశాఖ శుద్ధ ఏకాదశి గురువారం ఎనిమిదో తేదీ నుండి 13వ తేదీ వరకు గుండుగోలను లోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహెూత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతాయని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం కార్యనిర్వాహక అధికారి కే ఎం వంశీ తెలిపారు. ప్రముఖ ఆలయ ప్రధాన అర్చకులు ఎం రామానుజ మంగా పతి చార్యులు ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం అత్యంత అంగరంగ వైభవంగా జరుగుతుందని తెలిపారు. 8వ తేదీన శ్రీ వెంకటేశ్వర స్వామిని పెండ్లి కుమారుని చేయడం జరుగుతుందని 9వ తేదీన నవ కుంభారాధన కార్యక్రమం 10వ తేదీన వినాయకుని గుడి ఎదురుగా ఉన్న సన్నాహకము ను మావులపల్లి కాళీ హనుమాన్ బాబు ఆధ్వర్యంలో చేయడం జరుగుతుందని 11వ తేదీన గరుడోత్సవాన్ని నిర్వహిస్తామని 12వ తేదీన చక్రస్నానం అనంతరం పూర్ణాహుతి నిర్వహిస్తామని తెలిపారు. 13వ తేదీన పుష్ప ఉత్సవము ద్వాదశ కోవెల పుష్పాచా మహెూత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందని 15వ తేదీ గురువారం అన్న ప్రసాద వితరణ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్న సందర్భంగా నిర్వహిస్తున్నామని గుండుగోలను శ్రీ వెంకటేశ్వర దేవస్థానం కార్యనిర్వాక అధికారి కేఎం వంశీ తెలిపారు.

## నేడు శ్రీ సీతారామ ప్రభుత్వ వ్యాయామ విద్యా కళాశాలలో పర్యటించనున్న ఏలూరు ఎంపీ, దెందులూరు ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్



**దెందులూరు మే 5 నవభూమి** :విభజన ఆంధ్ర ప్రదేశ్ లోనే ఉన్న ఏకైక ప్రభుత్వ వ్యాయామ విద్య కళాశాల శ్రీ సీతారామ ప్రభుత్వ వ్యాయామ విద్యా కళాశాలలో ఆరవ తేదీ న గోపన్నపాలెం పిఈటీ కాలేజీ లో పర్యటించనున్న దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ , ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ యాదవ్, జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి పాల్గొంటారని శ్రీ సీతారామ ప్రభుత్వ వ్యాయామం విద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నతనియల్ ఈ కార్యక్రమం విజయవంతం చేసేందుకు దెందులూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గోపన్న పాలెం పాలెం గ్రామం మాజీ సర్పంచ్ మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు. తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షులు మోతూ్కరి నాని బాబు దగ్గరుండి ఏర్పాట్లు గురించి కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ నతానియల్ తో మరియు నాయకులతో చర్చించారు . ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ తో పాటు కూటమి సభ్యులు ఉన్నారు.

## దాహం తీర్చుటకు దాతలు సహకరించాలి: యంఆర్ఓ



**పుల్లలచెరువు-నవభూమి:**పుల్లలచెరువు మండలం వివిధ రకాల వ్యాపారస్తులకు దుకాణదారులకు మనవి. ఎండలు తీవ్రంగా ఉన్నందున ప్రతి ఒక్కరికి మంచినీరు అవసరం కనుక మండలంలోని వివిధ రకాల షాపుల దుకాణదారులు మండల కేంద్రమైన పుల్లలచెరువు మండలానికి చుట్టూ పల్లెటూరు నుంచి రైతులు సామాన్యులు వివిధ పనులను నిమిత్తం ప్రభుత్వ కార్యాలయాలకు వివిధ ప్రాంతాలకు వెళ్ళడానికి ప్రయాణికులు విరివిగా వస్తున్నరు కనుక తప్పనిసరిగా షాపుల ముందు రైతులకు సామాన్య ప్రజలకు మంచినీటి కుండలు ఏర్పాటు చేసి మంచినీరు అందించవలసిందిగా కోరడమైనది. అలాగే పశువులు పక్షులు మూగజీవాలు నీటి కోసం అల్లాడిపోతున్న సంగతి మన అందరికి తెలిసిందే. చిన్న చిన్న తొట్లు డ్రమ్ము లాంటివి ఏర్పాటు చేసి పశువులకు కూడా తాగునీరు అందించవలసిందిగా కోరడమైనది.

# అర్జీల సత్వర పరిష్కారమే ధ్యేయం

◆ దివ్యాంగుల వద్దకే వెళ్లి వారి నుండి అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి ◆ 226 అర్జీలు రాక






**దెందులూరు,మే 5 నవభూమి** :అర్జీదారుల సమస్యలను పరిష్కరించడమే కాకుండా వారిని గౌరవంగా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి స్పష్టం చేశారు.ఏలూరు కలెక్టరేట్ గోదావరి సమావేశం మందిరంలో సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంలో అర్జీదారుల నుంచి 226 దరఖాస్తులు స్వీకరించారు. వివిధ ప్రతిభావంతులు, దివ్యాంగులు వద్దకు వేదిక పైనుంచి కిందికి వచ్చి కలెక్టర్ వెట్రిసెల్వి అర్జీలు స్వీకరించి, వారి సావధానంగా విని వాటి పరిష్కార చర్యలకు సంబంధిత అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ వారితో పాటు జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి, డీఆర్వో వి. విశ్వేశ్వరరావు, ఆర్డీవో అచ్యుత అంబరీష్, డీఆర్‌డీఏ పీడీ అర్.విజయరాజు,ఎస్ సి కార్పొరేషన్ ఇడి యం.ముక్కంటి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె.భాస్కర్ వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ ప్రజా ఫిర్యా దుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంలో అందిన అర్జీలకు సత్వర పరిష్కారం అందించడమే లక్ష్యంగా చర్యలు తీసుకోవాలన్నారు.ప్రజలు అందించే అర్జీలపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు.వాస్తవ పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్జీదారులకు న్యాయం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుందన్నారు. అధికారులు ప్రత్యేక దృష్టిసారించి అర్జీదారుల సమస్యలు పరిష్కరించాలని సూచించారు.అందిన అర్జీలు కొన్ని:పెదవేగి మండలం న్యాయంపల్లి గ్రామానికి చెందిన కొమ్మిన వెంకటేశ్వరరావు తమ భూసమస్యపై అర్జీని అందజేసి పరిష్కారం తీసుకోవాలని కోరారు. ఏలూరు హనుమాన్ నగర్ కి చెందిన కుక్కర రమాదేవి అర్జీనిస్తూ తన భర్త నరసింహారావు అనారోగ్యంతో మరణించినందున తన జీవనోపాధి కోసం పెన్షన్ మంజూరు చేయాలని కోరారు. భీమడోలు మండలం ఎం.ఎం.పురంకు చెందిన బుంగ చంద్రరావు అర్జీనిస్తూ తన చేపల చెరువుకు సంబంధించి తనకు ఉన్న భూమి కన్నా తక్కువ ఆన్లైన్ లో నమోదు అయిందని ఈ విషయాన్ని పరిశీలించి మొత్తం భూమి ఆన్లైన్లో నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలను కోరారు. కైకలూరు మండలం ఆలపాడు చెందిన సుందర కనకదుర్గ అర్జీనిస్తూ తమ భూమి అడంగల్ నందు నమోదు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఏలూరు పవర్ పేటకు చెందిన పిల్ల హరి నారాయణ రావు అర్జీనిస్తూ దెందులూరు మండలం సోమవార్పడు లో భీష్మ పూరి కాలనీలో తమ ఫ్లాట్ సర్వే చేసి అప్పగించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఆర్డీటీ కోసం ప్రజా ఉద్యమం తథ్యం

◆ ఆలస్యం చేయకుండా ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్ఏ రెన్యూవల్ చేయాలి ◆ ఢిల్లీకి వెళ్లి మాట్లాడండి అంటూ ప్రజాప్రతినిధులకు సలహాలివ్వద్దు
◆ ముఖ్యమంత్రిగా చంద్రబాబే స్వయంగా ప్రత్యేక చొరవ చూపాలి ◆ ఆర్డీటీ అంటే స్వచ్ఛంద సంస్థ కాదు.. ఇక్కడి ప్రజల భావోద్వేగం

**అనంతపురం, మే 5 నవభూమి** :ఆర్డీటీకి ఫారిన్ కాంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ (ఎఫ్‌సీఆర్ఏ) రిజిస్ట్రేషన్‌ను రెన్యూవల్ చేసే విషయంలో ఇంకా ఆలస్యం జరిగితే ప్రజా ఉద్యమం తథ్యమని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి హెచ్చరించారు. తాను ఒక పార్టీకి ప్రతినిధిగా ఈ మాటలు చెప్పడం లేదని, జిల్లా పౌరుడిగా.. ఇక్కడ ఆర్డీటీ అందిస్తున్న సేవలను దగ్గరగా చూసిన వాడిగా చెబుతున్నానని అన్నారు. ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్ఏ రెన్యూవల్ డిమాండ్ చేస్తూ అనంతపురం కలెక్టరేట్ ఎదుట ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి అధ్యక్షతన సోమవారం రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ దీక్షలకు అనంత వెంకటరామిరెడ్డి సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఆర్డీటీ అనేది స్వచ్ఛంద సంస్థ మాత్రమే కాదని, ఇక్కడి ప్రజల జీవితాల్లో భాగం.. భావోద్వేగం అని అన్నారు. వెనుకబడిన ఈ జిల్లాలో ప్రజల కష్టాలను గమనించిన ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ ఆర్డీటీ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలను చేపట్టారని గుర్తు చేశారు. ఆర్డీటీకి విదేశాల్లో ఉన్న ఎంతో మంది దాతలు ఆర్థికంగా చేయూత అందించారన్నారు. ఐదున్నర దశాబ్దాలుగా ఆర్డీటీ ఎంతో మంది జీవితాల్లో వెలుగులు నింపిందని తెలిపారు. అలాంటి సంస్థకు ఎఫ్‌సీఆర్ఏ రెన్యూవల్ చేయకపోవడంతో ఆర్డీటీ సేవలకు అంతరాయం ఏర్పడిందన్నారు. దీని ఫలితంగా ప్రజలంతా ఆందోళన చెందుతున్నట్లు చెప్పారు. ఇప్పటికే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తాను విజ్ఞప్తి లేఖలు రాశానని గుర్తు చేశారు. ఇక్కడి ప్రజాప్రతినిధులు కూడా సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారన్నారు. ఈ క్రమంలో మీరు కేంద్రం వద్దకు వెళ్లి మాట్లాడండి అంటూ చంద్రబాబు తప్పించుకునే ధోరణలో మాట్లాడడం తగదన్నారు. రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఆర్డీటీని కాపాడాల్సిన బాధ్యత చంద్రబాబుపై



ఉందన్నారు. సంస్థ కార్యకలాపాలు సజావుగా సాగేలా సీఎం చంద్రబాబే ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు. కేంద్రంలో, రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వాలే అధికారంలో ఉన్నాయని గుర్తు చేశారు. ప్రజలు అండగా ఉన్న ఆర్డీటీని గుప్పెట్లో పెట్టుకోవాలని భావించొద్దని అన్నారు. ఆర్డీటీ సేవలు ఆగితే ఆ సంస్థకు వచ్చే నష్టం ఏమీ లేదని, కానీ ఇక్కడి ప్రజలు తీవ్రంగా నష్టపోతారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, వెనుకబడిన ప్రాంతాల్లోని ప్రజలకు నష్టం జరుగుతుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని ఎన్నో ప్రాంతాల్లో ఆర్డీటీ సేవా కార్యక్రమాలు చేస్తోందని చెప్పారు. కేంద్రం కూడా ఆర్డీటీని మతం కోణంలో చూడొద్దని సూచించారు. ఆర్డీటీకి ప్రజల అండ ఉందని, ఎఫ్‌సీఆర్ఏ రెన్యూవల్ విషయంలో ఇంకా ఆలస్యం జరిగితే ఈ రోజు సాకే హరి నాయకత్వంలో ప్రారంభమైన ఆందోళనలు అనతికాలంలోనే ప్రజా ఉద్యమంగా మారుతాయని హెచ్చరించారు. చంద్రబాబు కూడా రాయలసీమ వాసేనని, ఆర్డీటీ అందిస్తున్న సేవలు ఎలాంటివో ఆయనకు కూడా తెలుసన్నారు. మాయమాటలు చెప్పి కాలయాపన చేయకుండా తక్షణం ఆర్డీటీ కార్యకలాపాలు సజావుగా సాగేలా ముఖ్యమంత్రి చంద్రబాబు బాధ్యత తీసుకుని కేంద్రంతో మాట్లాడాలని సూచించారు.

### బ్రిస్బేన్‌లో వైఎస్సార్సీపీ

# గ్లోబల్ కనెక్ట్ మీటింగ్ విజయవంతం

◆ మానిఫెస్టో అంటే ఓ కాగితం కాదు, ఓ ప్రజా ఒప్పందం ◆ వైస్సార్సీపీ ఎన్ఆర్ఐ విభాగ గ్లోబల్ కోఆర్డినేటర్ ఆలూరు సాంబ శివారెడ్డి




**అనంతపురం మే 05 నవభూమి** :వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్ఆర్ఐ విభాగ గ్లోబల్ కో- ఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి బ్రిస్బేన్‌లో నిర్వహించిన వైఎస్సార్సీపీ గ్లోబల్ కనెక్ట్ కార్యక్రమంలో పాల్గొన్నారు.ప్రవాసాంధ్రుల విశేష ఉత్సాహం, ఆకాంక్షలతో భావోద్వేగపూరితతో కూడిన చర్చలతో ఈ కార్యక్రమం విజయవంతం కొనసాగింది.ఈ సందర్భంగా సాంబశివారెడ్డి మాట్లాడుతూ ం "జగనన్న ఒక నాయకుడు మాత్రమే కాదు %-% ప్రజల వ్యక్తీకరణకు ప్రతిబింబం. ఆయన నాయకత్వం మానవతా విలువల మీద, నైతిక బాధ్యత మీద నిలిచినది." ఆయన నిజాయితీ, నిబద్ధత, ప్రజల పట్ల గల సహానుభూతి ఈ భూమిపై అరుదైనదని స్పష్టంగా తెలిపారు.ఇతర రాజకీయ పార్టీలకు మానిఫెస్టో అంటే ఎన్నికల నాటికి నాలుగు గదుల్లో తయారైన హామీల కాగితం మాత్రమే. అధికారంలోకి వచ్చాక దాన్ని చెత్త బుట్టలో వదిలేస్తారు. కానీ జగనన్న మ్యానిఫెస్టో పాదయాత్రలో 3,648 కిలోమీటర్ల ప్రయాణంలో ప్రజల బాధలను, అవసరాలను వింటూ రూపొందించబడింది. మనం అధికారంలోకి వచ్చిన తర్వాత దాన్ని 100% అమలు చేశాం ం అది మన వాగ్దానం కాదు, మన కర్తవ్యంగా తీసుకున్నాం. మేమంతా %-% కార్యకర్తల నుండి సీఎం వరకు %-% ఐదేళ్ల పాటు గర్వంగా మ్యానిఫెస్టోను చేతిలో పట్టుకుని నడిచాం. ఇదే నిజమైన 'ప్రజల మ్యానిఫెస్టో' అని అన్నారు.జగనన్న పాలనలో జరిగిన చారిత్రాత్మక విప్లవాలను గుర్తు చేసుకోవాలన్నారు. 15,000 సచివాలయాలు, 2.6 లక్షల వాలంటీర్లు, ఆరోగ్యశ్రీ విస్తరణ, ఫ్యామిలీ డాక్టర్, 17 మెడికల్ కాలేజీలు, విద్యా రంగంలో నాడు-నేడు, ట్యాబ్‌లు, విదేశీ విద్య దీవెన, అమృతహస్తం వంటివి, మరియు ఆర్థికాభివృద్ధి రూ.13 లక్షల కోట్ల పెట్టుబడులు, 90పై గా మౌలిక ప్రాజెక్టులు అమల్లోకి తీసుకొచ్చారన్నారు. సామాజిక సంక్షేమంలో రూ. 4.47 లక్షల కోట్ల నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి జమ చేశారన్నారు.ప్రజల స్పష్టమైన మూడ్ - మళ్లీ జగనన్నే ముఖ్యమంత్రి కావాలన్న ఆలోచనలో ఉన్నారన్నారు.బాబు ఇచ్చిన అబద్ధ హామీలను ప్రజలు తెలుసుకుంటున్నారు. ప్రజలకు ఇప్పుడు జగనన్న పాలనలో భద్రత, అభివృద్ధి, న్యాయం ఎలా ఉండేదో గుర్తుకొస్తోంది. ఎన్నికలు ఎప్పుడొచ్చినా ం ప్రజల తీర్పు నూటికి నూరు శాతం జగన్ పక్షంలో ఉంటుందని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదన్నారు.ప్రవాసాంధ్రుల సోషల్ మీడియా బాధ్యతపై వారికి పిలుపునిచ్చారు. "సమాజాన్ని మోసం చేసే పచ్చ మీడియా అబద్ధాలను తిప్పి కొట్టేందుకు మనం వాస్తవాలతో స్పందించాలి. వాస్తవాలను గణాంకాలతో చెప్పండి. అభివృద్ధిని డేటాతో చూపించండి. జగనన్న వ్యక్తిత్వాన్ని ప్రపంచానికి పరిచయం చేయాల్సిన బాధ్యత ప్రవాసాంధ్రులదే." అని ఉద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో ఆస్ట్రేలియా వైఎస్ఆర్సీపీ కన్వీనర్ సూర్యనారాయణ రెడ్డి, క్వీన్స్ ల్యాండ్ కన్వీనర్ బ్రహ్మ రెడ్డి పార్టీ మద్దతుదారులు పాల్గొన్నారు.

## ఘనంగా చేతులు శుభ్రపరచుకునే దినోత్సవం వేడుకలు



**దెందులూరు మే 5 నవభూమి** :చేతులు శుభ్రపరచుకొని భోజనం చేయడం వల్ల 80% జీర్ణకోశ సంబంధ వ్యాధులను నివారించుకోవచ్చని ఏలూరు శనివారం పేట పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అక్తర్ సూచించారు ప్రపంచ హ్యాండ్ వాష్ డే చేతులు శుభ్రం చేసుకునే దినోత్సవం సందర్భంగా మాట్లాడుతూ అపరిశుభ చేతులతో భోజనం చేయటం వలన నులి పురుగు వ్యాధితోను, వాంతులు విరోచనాలు, కామెర్లు, టైఫాయిడ్, జిగట విరోచనాలు , అతి సార తదితర జీర్ణకోశ సంబంధ వ్యాధులు సంక్రమించే అవకాశం ఉంది కాబట్టి ప్రతి ఒక్కరూ భోజనానికి ముందు చేతులు కాళ్లు తినే ప్లేట్లు శుభ్రపరుచుకుని ఆరోగ్యం కాపాడుకోవాలని సూచించారు అసిస్టెంట్ మలేరియా అధికారి జే గోవిందరావు మాట్లాడుతూ మలమూత్ర విసర్జన తర్వాత, పెంపుడు జంతువులైన కుక్కపిల్లి, బాతు, తదితరు జంతువులు ముట్టుకున్నప్పుడు, రోగులను పరామర్శించి ఇంటికి వచ్చిన తర్వాత తప్పనిసరిగా చేతులు కాళ్లు కడుక్కోవాలని సూచించారు హ్యాండ్ వాష్ సంబంధించి 7 స్టెప్స్ సోదాహరణంగా చేసి అక్కడ ప్రజలుతో కూడా ప్రాక్టీస్ చేయించారు, వడదెబ్బ మరియు డెంగ్యూ జ్వరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ ఆసుపత్రులులో 63 రకాల ఉచిత రక్త పరీక్షలు అందుబాటులో ఉన్నాయి కాబట్టి ప్రజలందరూ ఈ సౌకర్యం వినియోగించుకోవలసిందిగా సూచించారు ఈ కార్యక్రమంలో మలేరియా హెల్త్ అసిస్టెంట్ మేకా శ్రీనివాసరావు, ల్యాబ్ టెక్నీషియన్ బాలాజీ, స్టాఫ్ నర్స్, ఫార్మసిస్ట్,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## షార్ట్ సర్క్యూట్ గురైన కుటుంబానికి నగర కాంగ్రెస్ పార్టీ ఆర్థిక సహాయం



**నెల్లూరు,మే 5,(నవభూమి)::**నెల్లూరు నగర నియోజకవర్గం పరిధిలోని 42వ డివిజన్లో కోటమిట్ట ప్రాంతంలో నివసిస్తున్న మహమ్మద్ సత్తాజ్ ఇల్లు అగ్ని ప్రమాదంలో పూర్తిగా కాలిపోయింది.ఈ విషయం తెలుసుకున్న నగర కాంగ్రెస్ అధ్యక్షులు నారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి 20 వేల రూపాయల ఆర్థిక సహాయం ప్రకటించడం ప్రకటించారు.ఆ సహాయాన్ని నెల్లూరు సిటీ కాంగ్రెస్ కమిటీ సభ్యుల అధ్వర్యంలో 42వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ చేతుల మీదుగా బాధిత కుటుంబానికి అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ షార్ట్ సర్క్యూట్ వలన అగ్నికి ఆహుతైన కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ ఆదుకుంటుందని,వారి కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందజేయాలని డిమాండ్ చేశారు.పేద,బడుగు బలహీన వర్గాల ప్రజలకు కాంగ్రెస్ పార్టీ భరోసాగా ఉంటుందని సిటీ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కే సంజయ్ కుమార్ జనరల్ సెక్రటరీ సుధీర్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మైనారిటీ సీనియర్ నాయకులు అల్లావుద్దీన్,నెల్లూరు రూరల్ ఇంచార్జ్ మల్లికార్జున్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ మైనారిటీ అధ్యక్షులు రెహమాన్,ధనుంజయ్, సేవాదళ్ సుజాత,సర్దార్,షబ్బీర్,సమీర్ చాంద్ బాషా,ముజాహిద్,తదితరులు పాల్గొన్నారు.

## పేద మహిళలను పారిశ్రామికవేత్తలుగా తయారు చేయడమే లక్ష్యం

**రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ**

**నెల్లూరు,మే 5,(నవభూమి)::**పేద మహిళలకు చేయూతనిచ్చి పారిశ్రామికవేత్తలుగా తయారు చేయడమే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా 700 తృప్తి క్యాంటీన్లను ప్రారంభించేందుకు ప్రణాళిక రూపొందించినట్లు రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ చెప్పారు. సోమవారం ఉదయం నెల్లూరు నగరం ఆత్మకూరు బస్టాండ్ సెంటర్ సమీపంలో మెప్మా ఆధ్వర్యంలో మెప్మా మహిళలు ఏర్పాటు చేసిన తృప్తి క్యాంటీన్ ను మెప్మా ఎండి తేజ్ భరత్ తో కలిసి మంత్రి నారాయణ ప్రారంభించారు.కాంటీన్ నిర్వహణపై మహిళా వ్యాపారులను మంత్రి వివరాలు అడిగి తెలుసుకున్నారు.భవిష్యత్తులో మహిళా పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని మంత్రి ఆకాక్షించారు.ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ తృప్తి కాంటీన్ ప్రారంభించటం చాలా తృప్తిగా ఉందన్నారు.పేద మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దాలన్నదే సీఎం చంద్రబాబు సంకల్పంగా మంత్రి చెప్పారు.స్మార్ట్ స్ట్రీట్ ప్రోగ్రాంలో భాగంగా రాష్ట్రంలోనే తొలి తృప్తి కాంటీన్ నెల్లూరులో ప్రారంభించామని,సారా ప్రాజెక్టు టైఅప్ తో నలుగురు మెప్మా మహిళలతో కాంటీన్ ప్రారంభించినట్లు వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా 3వేల మంది మెప్మా మహిళలతో 700 కాంటీన్లు ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టామని చెప్పారు.ఒక్కో మహిళా ఎంటర్ ప్రయినర్ నెలకు 30వేలు సంపాదించేలా చేస్తామని చెప్పారు.ఒక్కొక్క తృప్తి క్యాంటీన్లో నలుగురు మెప్మా మహిళలు ప్రత్యక్షంగా ఉపాధి పొందుతారని,పరోక్షంగా మరికొంతమందికి ఉపాధి లభిస్తుందని చెప్పారు.పేద మహిళల జీవన ప్రమాణాలు మెరుగుపరచడం, ప్రభుత్వం తరఫున వారికి చేయూతనిచ్చి స్వయం ఉపాధితో పారిశ్రామికవేత్తలుగా ఎదగడమే ప్రధాన లక్ష్యంగా అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు మంత్రి వివరించారు.ఈ కార్యక్రమంలో నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ నందన్,మెప్మా పీడీ రాధమ్మ,డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్,టీడీపీ సీనియర్ నాయకులు వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్పెర్సన్ తాళ్ళపాక అనురాధ,మాజీ జడ్పీటీసీ విజేతా రెడ్డి ,మెప్మా మహిళలు,స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.





# సింహాచలం ఘటన.. ప్రభుత్వం చేతిలో కీలక నివేదిక

**అమరావతి-నవభూమి** : సింహాచలంలో చందనోత్సవం సందర్భంగా క్యూ లైన్‌లో నిలుచున్న భక్తులపై గోడ కూలిన ఘటనకు సంబంధించి త్రీసభ్య కమిషన్.. తన ప్రాథమిక నివేదికను ప్రభుత్వానికి అందజేసింది. సోమవారం అమరావతిలో సీఎం చంద్రబాబు నాయుడుకి కమిషన్ చైర్మన్, పురపాలక శాఖ కార్యదర్శి సురేశ్ కుమార్ ఈ నివేదికను అందజేశారు. తాత్కాలికంగా నిర్మించిన గోడకు పునాది కూడా లేదని ఈ ప్రాథమిక నివేదికలో త్రీసభ్య కమిషన్ స్పష్టం చేసింది. భారీ వర్షం కారణంగా పెద్ద ఎత్తున నీరు.. బురద చేరడంతో బరువు కారణంగా ఆ గోడ కూలినట్టు కమిషన్ అభిప్రాయపడింది. గోడ దిగువకు నీరు వెళ్లేందుకు లీప్ హెూల్స్ కూడా లేవని ప్రాథమిక నివేదికలో పేర్కొంది.చందనోత్సవానికి వారం రోజుల ముందు ఈ గోడను హడావిడిగా నిర్మించినట్లు స్పష్టం చేసింది. అంతేకాకుండా.. ప్రసాద్ స్కీమ్‌లో భాగంగా ఈ గోడ నిర్మాణానికి హడావిడిగా అనుమతులిచ్చారని తెలిపింది. అలాగే గోడ నిర్మాణానికి ఎలాంటి డిజైన్లు కానీ.. పునాదులు కానీ లేకుండా నిర్మించారని తన ప్రాథమిక నివేదికలో కమిషన్ వెల్లడించింది. గోడ పటిష్టత గురించి, భక్తుల భద్రత గురించి ఎలాంటి తనిఖీలు చేయలేదని చెప్పింది.విశాఖపట్నం నగర పోలీస్ కమిషనర్‌తో సహా పలువురు ప్రత్యక్ష సాక్షుల నుంచి దీనిపై స్టేట్‌మెంట్లు తీసుకుని వాటిని సైతం త్రీసభ్య కమిషన్ నమోదు చేసింది. ఈ దుర్ఘటనకు ఆలయ ఈఓ, ఇంజనీరింగ్ సిబ్బంది, టూరిజం కార్పోరేషన్ అధికారులు, కాంట్రాక్టర్ లక్ష్మణ్ రావు బాధ్యులని కమిషన్ తన నివేదికలో పేర్కొంది. వీరందరిపై తీవ్ర చర్యలకు త్రీసభ్య కమిషన్ సిఫార్సు చేసింది. ఏప్రిల్ 21వ తేదీన నిర్మించిన గోడకు వీపింగ్ హెూల్స్ లేక పోవడం ప్రమాదానికి ప్రధాన కారణమని ఈ కమిషన్ తన నివేదికలో స్పష్టం చేసింది.

## దెందులూరు నియోజకవర్గ పరిధిలోని ప్రజల సంక్షేమం

### గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పాలన కొనసాగిస్తున్నాం

### దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్





**దెందులూరు మే 5 నవభూమి** :దుగ్గిరాలలోని క్యాంపు కార్యాలయంలో సోమవారం ఉదయం నియోజకవర్గంలోని పలువురు కూటమి నాయకులు, ప్రజలు దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ ని మర్యాదపూర్వకంగా కలిసి పలు ఆహ్వాన పత్రికలు, పుష్పగుచ్ఛాలు అందించారు. ఈ సందర్భంగా పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతుల స్వీకరించిన దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ గారు సత్వరమే వాటికి పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా దెందులూరు మండలం సానిగూడెం నుంచి వచ్చిన ఓ దివ్యాంగుడు తన పరిస్థితిని వివరించగా అతనికి ఆర్టిఫిషియల్ లింబ్ (కృత్రిమ కాలు) ఏర్పాటు చేసేందుకు అవసరం అయిన చర్యలు చేపడతామని దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ గారు మాట్లాడుతూ గత వైసిపి పాలనలో నిరాదరణకు గురైన దెందులూరు నియోజకవర్గాన్ని సమగ్ర అభివృద్ధి పథంలో నడిపించేందుకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి రోజుల నుంచి అన్ని విధాలా కృషి చేస్తున్నామని తెలిపారు. దెందులూరు నియోజకవర్గ పరిధిలోని ప్రజల సంక్షేమంతో పాటు, గ్రామాల సమగ్ర అభివృద్ధి దిశగా కూడా ప్రత్యేక కార్యాచరణ రూపొందించి సంక్షేమ కార్యక్రమాలను అభివృద్ధి కార్యక్రమాలను సమ ప్రాధాన్యతతో ముందుకు తీసుకు వెళ్తున్నామని దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ తెలిపారు.


## వైస్సార్సీపీ ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించిన పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి



**నెల్లూరు,మే 5,(నవభూమి)::** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు సిటీ నియోజకవర్గం ఆధ్వర్యంలో నెల్లూరు నగరంలోని వి ఆర్ సి సెంటర్ దగ్గర ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రాన్ని వైసిపి నాయకులతో కలిసి వైఎస్ఆర్సిపి నెల్లూరు సిటీ ఇంచార్జ్,ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు.అనంతరం ప్రజలకు మజ్జిగని పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు సేవలు అందించాలనే దృక్పథంతో నెల్లూరు నగర నియోజకవర్గంలో మజ్జిగ చలివేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు.ఎండవేడిమి ఎక్కువగా ఉండడంతో ప్రజల దాహార్తిని తీర్చేందుకు.. చలివేంద్రాల ఏర్పాటు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. మరో రెండు రోజుల్లో మరి కొన్ని చలివేంద్రాలు కూడా ఏర్పాటు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు హంజా హుస్సేని,రాష్ట్ర అధికార ప్రతినిధి మల్లి నిర్మల,జిల్లా యువజన విభాగం అధ్యక్షులు కార్పొరేటర్ ఊటుకూరు, నాగార్జున,జిల్లా ప్రధాన కార్యదర్శి,కార్పొరేటర్ వేలూరు ఉమా మహేష్, జిల్లా ఉపాధ్యక్షుడు మజ్జిగ జయకృష్ణా రెడ్డి, కార్పొరేటర్లు కామాక్షి దేవి, జయలక్ష్మి,నీలి రాఘవరావు,నేతాజీ వేదవతి సుబ్బారెడ్డి,సీనియర్ నాయకులు పెర్నేటి కోటీశ్వర్ రెడ్డి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ మున్వర్,ఎస్దాని, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు ఆశ్రిత్ రెడ్డి, 11వ డివిజన్ ఇంచార్జ్ మహేష్ యాదవ్, మాబాషా,పెంచలయ్య,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గిడ్డికి కృతజ్ఞతలు తెలిపిన కిరణ్

**అయినవిల్లి మే 5 : (నవభూమి)** :అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేసేందుకు అయినవిల్లి మండలం ఎన్. పెదపాలెం విచ్చేసిన ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణను వానపల్లి సత్యాల సత్యనారాయణ మెమోరియల్ ఎఫ్ఎల్ సి అధ్యక్షుడు సత్యాల అరుణ కిరణ్ కలసి బొకే అందించారు. గత నెలలో తమ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్యశిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించిన సంగతిని గుర్తుచేసి కృతజ్ఞతలు తెలిపారు.



### ఎస్సీ ఎస్టీ బీసీ బడుగు బలహీన వర్గాల వారికి

# సాగు పట్టాలు మంజూరు చేయాలి

◆ అర్హులైన వారికి చర్మ కారులుకు పెన్షన్లను మంజూరు చేయాలి, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పరిరక్షించాలి



**దెందులూరు మే 5 నవభూమి** :ఏలూరు జిల్లా ఏలూరు కలెక్టరేట్ లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో భాగంగా దళిత సేన సింహగర్జన ధర్నా కార్యక్రమంలో భాగంగా ఏలూరు జిల్లా కలెక్టర్ శ్రీ వెట్రిసెల్వి గారిని దళితసేన వ్యవస్థాపక అధ్యక్షులు జిజ్జువరపు రవి ప్రకాష్ మరియు దళిత సేన నాయకులు కలిసినారు ఈ సందర్భంగా రవి ప్రకాష్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ బీసీ బడుగు బలహీన వర్గాల వారు పూర్వం నుండి నేటి వరకు బండి దారి భూములు గయ్యాలి భూములు సామాజికఅటవీ భూములు మెట్ట భూములు సాగు చేసుకుని జీవించే వీరికి భూమిపై హక్కు కల్పించే విషయమై గ్రామసభ ఆమోదం లేకుండా జిల్లా రెవెన్యూ యంత్రాంగం వారు చే గుర్తించబడి సాగు పట్టాలు మంజూరు చేయాలని .అదేవిధంగా రాష్ట్రంలో డప్పు కళాకారులు చర్మకారులు కు యొక్క అర్హులైన వారికి పెన్షన్ మంజూరు చేయాలని అదేవిధంగా రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పరిరక్షించాలని అందుకు ఎస్సీ సెల్ పోలీస్ స్టేషన్లను ఏర్పాటుచేసి దర్యాప్తు అధికారిగా డిఎస్పీ స్థాయి అధికారిని నియమించాలని విజ్ఞప్తి చేస్తూ గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి కలెక్టర్ వారి ద్వారా వినతి పత్రాన్ని సమర్పించడం జరిగింది అంతకుముందు ఏలూరు నగరం ఓవర్ బ్రిడ్జి పక్కన గల బాబు జగజీవన్ రావ్ విగ్రహం వద్ద మరియు ఏలూరు జిల్లా కలెక్టరేట్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో దళిత సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాకర్లమూడి వెంకటరావు దళిత సేన ఏలూరు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ స్టాలిన్ పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు చీలి మోహనరావు పశ్చిమగోదావరి జిల్లా మహిళా అధ్యక్షురాలు దిరుసు పాముల పుష్ప ఏలూరు జిల్లా దళిత సేన ఇంచార్జ్ మరియు ప్రధాన కార్యదర్శి ఈదియా ఏలూరు జిల్లా మహిళా అధ్యక్షురాలు బేతాళ జయసుధ చింతలపూడి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు మోనూరు దేవ మాత లింగపాలెం మండల బీసీ సెల్ అధ్యక్షులు కొప్పుల నాగేందర్ పెదవేగిమండల ఉపాధ్యక్షురాలు ఝాన్సీ లక్ష్మి చింతలపూడి పట్టణ అధ్యక్షులు కార్తీక్ బట్టు వారు గూడెం గ్రామ అధ్యక్షులు నారపాము రాజేష్ ఉపాధ్యక్షులు భాను ప్రసాద్ బట్టు వారి గూడెం గ్రామ అధ్యక్షురాలు రాణి కడియద్ద గ్రామ అధ్యక్షులుఅధ్యక్షులు సుందర్ రావు తాడేపల్లిగూడెం మండల ఇంచార్జ్ కిలాడి రవి ఉపాధ్యక్షులు తాతయ్య మరియు నాయకులు పాల్గొన్నారు.

### రాష్ట్రంలో 123 మున్సిపాలిటీల్లో

# పార్కులను అభివృద్ధి చేస్తాం

◆ రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ◆ నెల్లూరు నగరంలో ఆధునీకరించిన తిక్కన పార్కును ప్రారంభించిన మంత్రి



**నెల్లూరు,మే 5,(నవభూమి)**::నెల్లూరు నగరంలో ఆధునికరించి ప్రారంభిస్తున్న ఒక్కొక్క పార్కులో పిల్లల కేరింతలు,ఆనందం చూస్తుంటే మనసుకు చాలా సంతృప్తిగా ఉందని రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ చెప్పారు. సోమవారం ఉదయం నెల్లూరు రంగనాయకులపేటలోని తిక్కన పార్కును మంత్రి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి పార్కులో కలియతిరుగుతూ క్రీడాపరికాల వద్ద చిన్నారులతో ఆనందంగా గడిపారు.మంత్రికి ఘనస్వాగతం పలికిన ముస్లింలు రాష్ట్ర అభివృద్ధికి పాటుపడుతున్న మంత్రి సంకల్పం నెరవేరాలని ప్రత్యేక ప్రార్ధనలు చేశారు.వాకర్స్ అసోసియేషన్ సభ్యులు మంత్రిని సత్కరించారు.ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ ఎంతో ప్రసిద్ధి చెందిన తిక్కన పార్కులో రూ.30 లక్షలతో ప్లే ,జిమ్ ఎక్విప్మెంట్‌ను ఏర్పాటుచేసినట్లు చెప్పారు. 2018లోనే నెల్లూరు నగరంలో 100 పార్కుల అభివృద్ధికి శ్రీకారం చుట్టామన్నారు.గత ప్రభుత్వం పార్కుల అభివృద్ధిని అటకెక్కించిందన్నారు. మళ్లీ ఇప్పుడు తమ ప్రభుత్వ హయాంలో పార్కుల అభివృద్ధి పనులు మొదలుపెట్టినట్లు చెప్పారు. ప్రజారోగ్య పరిరక్షణతో పాటు పిల్లలకి ఆహ్లాదం కోసం పార్కులను ఆధునీకరిస్తున్నామన్నారు. ప్రారంభించిన పార్కుల్లో పిల్లల కేరింతలు ,సంతోషాన్ని చూస్తే ఆనందంగా ఉందని మంత్రి నారాయణ చెప్పారు.అన్ని పార్కుల్లో కూడా భద్రత కోసం సిసి కెమెరాలను ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు.రాష్ట్రంలో ఖాజానా ఖాళీగా వుందని, ప్రజలందరూ కాస్త ఓపికతో ప్రభుత్వానికి సహకరించాలని మంత్రి నారాయణ కోరారు. ఇప్పుడిప్పుడే ఒక్కొక్క హామీని నెరవేరుస్తున్నట్లు చెప్పారు.రాష్ట్రంలోని 123 మున్సిపాలిటీల్లో పార్కులను అభివృద్ధి చేస్తామని, రాష్ట్రంలోని ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన అన్ని హామీలను తప్పకుండా నెరవేర్చడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఈ సందర్భంగా మంత్రి పునరుద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ కమిషనర్ నందన్,డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్,టీడీపీ సీనియర్ నాయకులు వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాళ్ళపాక అనురాధ,మాజీ జడ్పీటీసీ విజేతా రెడ్డి,ప్రజాప్రతినిధులు, అధికారులు,స్థానిక నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ కొనుగోళ్లపై జగన్‌ది అసత్య ప్రచారం

◆ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆగ్రహం



**అమరావతి, మే 25 (నవభూమి)** విద్యుత్ కొనుగోళ్ల ఒప్పందాలపై వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న ప్రచారం పూర్తిగా అసత్యమని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తీవ్రంగా ఖండించారు. సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ, జగన్ చేస్తున్న ఆరోపణలను తప్పుదోవ పట్టించే ప్రయత్నంగా అభివర్ణించారు.వైసీపీ హయాంలో యూనిట్ విద్యుత్ ను కేవలం రూ.2.49కే కొనుగోలు చేశామని జగన్ చేస్తున్న వాదన పూర్తిగా అవాస్తవమని మంత్రి స్పష్టం చేశారు. వాస్తవానికి, ఆ సమయంలో యూనిట్ విద్యుత్ ను దాదాపు రూ.5 కంటే ఎక్కువ ఖర్చు చేసి కొనుగోలు చేసినట్లు ఆయన వివరించారు.యాక్సిస్ కంపెనీతో కూటమి ప్రభుత్వం చేసుకున్న ఒప్పందంపై వైసీపీ నాయకులు చేస్తున్న వ్యాఖ్యలు సత్యదూరమని మంత్రి అన్నారు. యాక్సిస్ తో చేసుకున్న ఒప్పందం వంద శాతం సక్రమమేనని ఆయన తేల్చిచెప్పారు. ఈ ప్రాజెక్టు వల్ల ఆంధ్రప్రదేశ్ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించడంతో పాటు ప్రభుత్వానికి పన్నుల రూపంలో ఆదాయం వస్తుందని ఆయన పేర్కొన్నారు.జగన్ స్వలాభం కోసం చేసుకున్న విద్యుత్ ఒప్పందాలకు, ప్రజా అవసరాల కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం చేసుకునే ఒప్పందాలకు చాలా తేడా ఉందని మంత్రి స్పష్టం చేశారు. తప్పుడు ప్రచారాలతో ప్రజలను మోసగించే ప్రయత్నం జగన్ మానుకోవాలని ఆయన హితవు పలికారు.అవినీతిలో కూరుకుపోయిన జగన్ కు, కూటమి ప్రభుత్వం ప్రజలకు చేసే మంచి కూడా వక్రంగానే కనిపిస్తుందని మంత్రి ఎద్దేవా చేశారు. సెకీ కేవలం సోలార్ ఎనర్జీ మాత్రమేనని, యాక్సిస్ కంపెనీ సోలార్, విండ్ తో పాటు బ్యాటరీ స్టోరేజ్ ప్రాజెక్టులను కూడా నిర్వహిస్తుందని ఆయన వివరించారు.వైసీపీ ప్రభుత్వ అనైతిక విద్యుత్ ఒప్పందాల వల్ల పీక్ అవర్స్ సమయంలో యూనిట్ కు రూ.8 నుంచి 10 వరకు వెచ్చించి విద్యుత్ కొనుగోలు చేయాల్సి వస్తోందని మంత్రి తెలిపారు. ఈ సమస్యను అధిగమించేందుకు సోలార్, విండ్, బ్యాటరీ స్టోరేజీతో కూడిన తొలి ప్రాజెక్టును త్వరలో ఆంధ్రప్రదేశ్ లో అందుబాటులోకి తీసుకురానున్నట్లు ఆయన వెల్లడించారు. రాష్ట్రానికి అన్ని విధాలా లబ్ధి కలిగే యాక్సిస్ విద్యుత్ ఒప్పందాలపై జగన్ విష ప్రచారాలు ఆపాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్ డిమాండ్ చేశారు.

# పర్యాటకాభివృద్ధికి.. ఇదే అదును

**ఇచ్ఛాపురం-నవభూమి** : పర్యాటకాభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. ఈ నేపథ్యంలో ఇచ్ఛాపురం మండలంలోని విదేశీ విహంగ కేంద్రమైన 'తేలుకుంచి'ని కూడా అభివృద్ధి చేయాలని ఈ ప్రాంతవాసులు కోరుతున్నారు. చిత్తడి, తంపర నేలలకు తేలుకుంచి గ్రామం ప్రసిద్ధి. ఇక్కడ పక్షులకు సమృద్ధిగా ఆహారం లభిస్తుంది. సంతానోత్పత్తికి అనుకూలమైన వాతావరణం. అందుకే సైబీరియా, జర్మనీ, ఆస్ట్రేలియా, సింగపూర్, మలేషియా, హంగేరి దేశాల నుంచి పక్షులు వేలాది కిలోమీటర్లు ప్రయాణించి.. ఇక్కడకు ఏటా సెప్టెంబరు, అక్టోబరులో వస్తుంటాయి. ఏడు నెలలపాటు ఇక్కడే ఉండి.. స్థానికులను కనువిందు చేస్తాయి. గుడ్లుపెట్టి సంతానోత్పత్తి చేస్తాయి. పిల్లలు కొంచెం పెద్దయ్యాక వాటితో మార్చి, ఏప్రిల్‌లో తిరుగుపయనమవుతాయి. ఈ క్రమంలో ప్రస్తుతం పక్షులు తిరుగుముఖం పడుతున్నాయి. మళ్లీ అక్టోబరులో రానున్నాయి. ఈ సమయంలో విడిది కేంద్రంలో అభివృద్ధి పనులు చేపడితే బాగుంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. దీనిపై ప్రభుత్వం దృష్టి సారించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.వైసీపీ హయాంలో నిర్లక్ష్యం టీడీపీ ప్రభుత్వ హయాంలో తేలుకుంచిలో కొన్నిరకాల నిర్మాణాలు జరిగాయి. 2019 ఆరంభంలో తేలుకుంచిని పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు కీలక ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. తర్వాత వైసీపీ అధికారంలోకి రావడంతో అవన్నీ బుట్టదాఖలు అయ్యాయి. పర్యాటకశాఖకు ఎటువంటి నిధులు కేటాయించకపోవడంతో అభివృద్ధి పనులు చేపట్టలేదు. విదేశీ పక్షుల సంతోనాత్పత్తికి సంబంధించి ఏర్పాట్లు చేయలేదు. దీంతో గుడ్లుతోపాటు చాలా పక్షులు చెట్టు కింద నుంచి జారిపడి మృత్యువాత పడుతున్నాయి. కనీసం చెట్లకు వలలు ఏర్పాటు చేసినా కొంతవరకూ పక్షులను రక్షించవచ్చు. చుట్టుపక్కల చెరువులను అభివృద్ధి చేస్తే పక్షులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. అటవీ, పర్యాటక శాఖ సంయుక్తంగా చర్యలు చేపడితే విదేశీ పక్షుల విడిది కేంద్రం అభివృద్ధి సాధించే అవకాశముంది. కాగా.. తేలుకుంచితోపాటు తేలినీలాపురంలో పక్షుల విడిది కేంద్రాల అభివృద్ధికి సంబంధించి ప్రతిపాదనలు పంపామని అధికారులు చెబుతున్నారు.పక్షులను చూస్తే బాధేస్తోంది..విదేశీ పక్షులు వచ్చినప్పుడు చాలా ఆనందం వేస్తుంది. అవి వస్తేనే ఈ ప్రాంతంలో సమృద్ధిగా పంటలు పండుతాయని మా నమ్మకం. కానీ ఈ కేంద్రంలో పక్షులు పడే బాధలు వర్ణనాతీతం. సరైన ఏర్పాట్లు లేక చెట్లపై నుంచి జారిపడి సంతానోత్పత్తి గుడ్లు పగిలిపోతుంటాయి. పక్షులు సైతం మృత్యువాత పడుతుంటాయి. ఆ సమయంలో చాలా బాధేస్తోంది. ఈ కేంద్రాన్ని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది. పాతిర్ల రాజశేఖర్, తేలుకుంచి, ఇచ్ఛాపురంప్రభుత్వం దృష్టిపెట్టాలి పక్షుల విడిది కేంద్రంపై వైసీపీ పాలనలో కనీస స్థాయిలో పర్యవేక్షణ లేదు. అటవీశాఖ, పర్యాటకశాఖ అధికారులు పట్టించుకోలేదు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఈ విదేశీ పక్షుల కేంద్రంపై దృష్టిపెట్టాలి.

## రోడ్డు ప్రమాదంలో టిడిపి కార్యకర్త వేణుగోపాల్ మృతి అత్యంత బాధాకరం

### అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో వేణుగోపాల్ మృతదేహానికి నివాళులు అర్పించిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి





**అనంతపురం. మే 05 నవభూమి** :నల్లమడ మండలం ఎర్రవంకపల్లికి చెందిన టీడీపీ సీనియర్ కార్యకర్త మందల వేణు గోపాల్ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి అనంతపురం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు .ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి వేణు గోపాల్ పార్థివ దేహాన్ని సందర్శించి,ఆ కుటుంబాన్ని పరామర్శించి, ధైర్యం చెప్పారు. మృతుడు గోపాల్ పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఒక నిబద్ధత కలిగిన టీడీపీ కార్యకర్త గోపాల్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం అత్యంత బాధాకరమని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. పార్టీకి నిబద్ధత కలిగిన కార్యకర్తగా వేణుగోపాల్ చేసిన సేవలు మరువలేనివని అన్నారు. ఆయన లేని లోటు ఆ కుటుంబానికి ,పార్టీకి తీరని లోటని ఇది ఆ కుటుంబానికి ఎవరు తీర్చలేనిదనీ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. వేణుగోపాల్ మృతితో తీవ్ర విషాదంలో ఉన్న ఆ కుటుంబానికి ధైర్యం చెప్పి ఓదార్చారు. అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చి కొంత ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఆ కుటుంబానికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అన్నం లక్ష్మీనారాయణ, ప్రసాద్ రెడ్డి, రామాంజినేయులు, శ్రీరాములు, ఎర్రవంకపల్లి గ్రామస్తులు ,టీడీపీ కూటమి నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టంపై ఉద్యోగులకు అవగాహన




**అనంతపురం మే 05నవభూమి** : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మలేరియా విభాగం నందు జిల్లా మలేరియా అధికారి ఓబులు అధ్యక్షతన అనంతపురం జిల్లా సమాచార హక్కు పరిరక్షణ సంఘం జిల్లా అధ్యక్షులు ఏ.ఒన్నురప్ప సమాచార హక్కు చట్టం 2005 పై ఉద్యోగులకు అవగాహన కల్పించారు. ఈ చట్టం 2005 సంవత్సరం మే 11వ తేదీన లోక్ సభ ఆమోదం,మే 12వ తేదీన రాజ్యసభ ఆమోదం, జూన్ 15వ తేదీన భారత రాష్ట్రపతి ఆమోదం, జూన్ 21న గెజిట్ ప్రచురణ పొంది అక్టోబర్ 12, 2005 నుండి దేశవ్యాప్తంగా అమల్లోకి వచ్చిందని తెలియజేశారు. అధికార యంత్రాంగంలో పారదర్శకత, జవాబుదారీతనం తీసుకురావడం కోసం,అధికార యంత్రాంగాల అదుపులో ఉన్న సమాచారాన్ని ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకూ, పౌరులకున్న సమాచార హక్కును చట్టబద్ధం చేయడం కోసం, కేంద్ర సమాచార కమిషన్ ను,రాష్ట్ర సమాచార కమిషన్లను నెలకొల్పడం కోసం, సంబంధిత ఇతర అంశాల కోసం ఈ చట్టం ఉద్దేశించబడిందని తెలియజేశారు. ఈ చట్టం ప్రకారము ప్రతి పౌరుడు చట్టానికి లోబడి తనకు కావలసిన సమాచారాన్ని పొందవచ్చునని అందుకు అధికార యంత్రాంగం పారదర్శకంగా, నిర్ణీత సమయంలోగా సమాచారం అందించాలని తెలియజేశారు. సమాచార హక్కు చట్టం కిందకు వచ్చే అనేక విషయాలను ఉద్యోగులకు తెలియజేశారు అనంతరం ఉద్యోగులు అడిగిన అనేక ప్రశ్నలకు సావధానముగా జవాబు చెప్పారు. ఈ కార్యక్రమంలో సహాయ మలేరియా అధికారి సత్యనారాయణ, సూపరిటెండెంట్ శ్రీలత,ఉమ్మడి అనంతపురం జిల్లా మలేరియా సబ్ యూనిట్ అధికారులు,సూపర్వైజర్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఈ చట్టంపై తమ అనుమానాలను నివృత్తి చేసిన వన్నూరప్ప గారికి ఉద్యోగులు ధన్యవాదాలు తెలిపారు.

## ప్రభుత్వ ఆసుపత్రికి అంబులెన్స్ సౌకర్యం

### అంబులెన్స్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి

**మాడుగుల మే 5 నవభూమి** :మాడుగుల : మండల కేంద్రం మాడుగుల లో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి ప్రభుత్వం అంబులెన్స్‌ను మంజూరు చేసింది.ఈ అంబులెన్స్ ను నియోజక వర్గం ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆసుపత్రి కి అంబులెన్స్ సౌకర్యం లేకపోవడం తో రోగుల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.వారి పరిస్థితి నీ చూసి అంబులెన్స్ ఏర్పాటు చేశామని తెలిపారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర కొప్పు వెలమ సంక్షేమ శాఖ చైర్మన్ పీ వీ జి కుమార్,మాడుగుల మార్కెట్ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పల రాజు,ఆసుపత్రి వైద్యులు ,కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ముసురు వాతావరణం



**అనకాపల్లి-నవభూమి** జిల్లాలో ఆదివారం ముసురు వాతావరణం నెలకొంది. తెల్లవారుజాము నుంచే ఆకాశం మేఘావృతమై వుంది. ఉదయం పది గంటల ప్రాంతంలో జల్లులతో వర్షం మొదలైంది. అనంతరం పలు మండలాల్లో ఈదురు గాలులతో భారీ వర్షం కురవగా, పలుచోట్ల మోస్తరు వర్షం కురిసింది. ఆకాశంలో మేఘాలు దట్టంగా కమ్ముకోవడంతో పట్టపగలు చీకట్లు కమ్ముకున్నాయి. గాలులు అధికంగా వీచిన ప్రాంతాల్లో కొంతసేపు విద్యుత్ సరఫరాను నిలుపుదల చేశారు. ఎండలు మండిపోయే తరుణంలో ఇందుకు భిన్నంగా వర్షాలు కురుస్తూ, వాతావరణం చల్లగా వుండడంతో ప్రజలు ఊటర చెందుతున్నారు. జిల్లాలో ఆదివారం ఉదయం 8.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు వివిధ మండలాల్లో కురిసిన వర్షం పాతం వివరాలు.. నక్కపల్లిలో 54.2 మిల్లీమీటర్లు, కోటవురట్లలో 38.6, పాయకరావుపేటలో 35.8, ఎలమంచిలిలో 34.4, కశింకోటలో 32, మునగపాకలో 26.2, చీడికాడలో 23.8, మాడుగులలో 23.6, నాతవరంలో 23.4, మాకవరపాలెంలో 18.4, బుచ్చెయ్యపేటలో 19.2, రోలుగుంటలో 10.2, ఎస్.రాయవరంలో 9.6, రావికమతంలో 9.4, అచ్యుతాపురంలో 8.2, దేవరాపల్లిలో 6.8, అనకాపల్లిలో 6.2, చోడవరంలో 5.4, గొలుగొండలో 4, కె.కోటపాడులో 4, నర్సీపట్నంలో 3.6, రాంబిల్లిలో 3.4, సబ్బవరంలో 1.8, పరవాడలో 1.4 ఎం.ఎం. వర్షపాతం నమోదైంది.వేసవి దుక్కులకు అనుకూలంజిల్లాలో గత వారం రోజుల నుంచి అడపా దడపా కురుస్తున్న వర్షాల వల్ల రబీ పంటలకు, తోటలకు మేలు జరుగుతుందని వ్యవసాయ పరిశోధనా స్థానం సేద్యం శాస్త్ర విభాగం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ కె.వి.రమణమూర్తి తెలిపారు. ఈ వర్షాలను వినియోగించుకొని వివిధ పంటలను సాగు చేస్తున్న రైతులు చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులను ఆయన సూచించారు.

## ప్రజా దాహార్తి తీర్చడం అభినందనీయం



**బాపట్ల - నవభూమి :** వేసవి సమయంలో ప్రజల దాహార్తి తీర్చేందుకు మజ్జిగ పంపిణీ చేయడం సంతోషనీయమని ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ సభ్యులను సమగ్ర శిక్ష అభియాన్ బాపట్ల జిల్లా డైరెక్టర్ నాగిరెడ్డి అభినందించారు.బాపట్ల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రతి సోమవారం ఏర్పాటు చేసే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఫిర్యాదులు చేయడానికి జిల్లా నలుమూలల నుండినుంచి వచ్చే ప్రజలకు ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ప్రాంగణంలో సోమవారం మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని సమగ్ర శిక్ష అభియాన్ జిల్లా డైరెక్టర్ నాగిరెడ్డి చేతుల మీదగా ప్రారంభించారు.ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో స్నేహితులందరూ కలిసికట్టుగా అనేక సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయం అన్నారు.ప్రజలకు వేసవి తాపాన్ని తగ్గించేందుకు గత అనేక వారాలుగా మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని చేస్తున్నారని భవిష్యత్తులో మరెన్నో సేవా కార్యక్రమాలతో ప్రజలను ఆదుకునేందుకు ఆర్గనైజేషన్ మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు బంద్రెడ్డి గోపి,కోశాధికారి జోగి సువర్ణ రాజు,సభ్యులు బొగ్గవరపు శివ,భీమ కోటేశ్వరరావు,చదలవాడ శ్రీకృష్ణ,విన్నకోట శ్రీనివాసరావు,పులిపాటి రాజు,తన్నీరు గోపి,ఆత్మకూరు నరేష్,నరాలశెట్టి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుతో బాపట్ల జిల్లాలో ఇద్దరు మృతి

### జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి



**బాపట్ల - నవభూమి :** ఉరుములు మెరుపులతో కురిసిన అకాల వర్షం, పిడుగుపాటుతో బాపట్ల జిల్లాలో ఇద్దరు మృతి చెందారని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లారు.అకాల వర్షం తెచ్చిన నష్టంపై అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ముఖ్యమంత్రి సోమవారం వీక్షణ సమావేశం నిర్వహించారు.మరో రెండు రోజులు వాతావరణ పరిస్థితుల దృష్ట్యా అన్ని జిల్లాల కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని సీఎం చెప్పారు.అధికారుల మధ్య కమ్యూనికేషన్ గ్యాప్ లేకుండా చూసుకోవాలన్నారు.ప్రతి ఏటా ఏర్పడే విపత్తుల సమయాన్ని పరిగణనలోకి తీసుకుని అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు.ప్రాణ నష్టాన్ని పూర్తిగా అరికట్టడానికే ప్రవేశపెట్టిన వ్యవస్థను సద్వినియోగం చేసుకోవాలన్నారు.అధికార యంత్రాంగం మానవతా దృక్పథంతో పనిచేయాలన్నారు.అనేక ప్రాంతాలలో విద్యుత్ పునరుద్ధరణ కార్యక్రమం సమర్ధంగా చేపట్టారని ప్రశంసించారు.అకాల వర్షం ధాటికి జిల్లాలో ఆరు పశువులు మృతి చెందాయని జిల్లా కలెక్టర్ జె వెంకటమురళి సీఎంకు వివరించారు.కేవలం మూడు మండలాల్లో మాత్రమే 77 ఎం.ఎం వర్షపాతం నమోయ్యిందని,మిగిలిన ప్రాంతాలలో వర్షం పడలేదన్నారు.వ్యవసాయ పంటలన్నిటికీ కోతలు పూర్తయ్యాయన్నారు.ఇప్పటి వరకు ఉద్యాన పంటలకు ఎలాంటి నష్టం వాటిల్ల లేదన్నారు. వాతావరణ శాఖ నుంచి హెచ్చరిక రాగానే దిగువ స్థాయికి ఆ సమాచారాన్ని చేరవేశామన్నారు.మృతుల కుటుంబాలను పరామర్శించి,ప్రభుత్వ నిబంధనల ప్రకారం పరిశీలన చేయాలని తహసిల్దార్లను ఆదేశించామన్నారు.ఎక్కడ ఎలాంటి సమస్యలు లేకుండా అన్ని చర్యలు తీసుకున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు.ఈ సమావేశంలో జిల్లా నుంచి జిల్లా రెవిన్యూ అధికారి జి.గంగాధర్‌గౌడ్,అనుబంధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అర్జీలు నిర్ణీత గడువులోపు పరిష్కరించాలి

### జిల్లా ఎస్పీ తుషార్ డూడి



**బాపట్ల - నవభూమి :** పిజిఆర్ఎస్ కార్యక్రమం ద్వారా వచ్చిన అర్జీలను నిర్ణీత గడువులోపు చట్ట పరిధిలో విచారించి పరిష్కరించాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ నిర్వహించారు.జిల్లా నలుమూలల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు వారి సమస్యలను జిల్లా ఎస్పీకి స్వయంగా విన్నవించుకున్నారు. అర్జీదారుల సమస్యలను కులంకషంగా విని వారు ఇచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించారు. చట్ట పరిధిలో విచారించి అర్జీలను నిర్ణీత గడువులోపు పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు. అర్జీలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. పిజిఆర్ఎస్ కార్యక్రమం ద్వారా వచ్చిన అర్జీల పరిష్కారానికి తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయానికి పంపాలని అధికారులను ఆదేశించారు. ఈరోజు నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో కుటుంబ కలహాలు, ఆస్తి తగాదాలు, అత్తారింటి వేధింపులు, భూ వివాదాలు ఇతర పలు సమస్యల పరిష్కారం కోసం 51 మంది ఫిర్యాదుదారులు తమ అర్జీలను అందజేసినారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్, పి జి ఆర్ ఎస్ సెల్ ఎస్సై, ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## జిల్లాలో అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ కార్యకలాపాలు సమర్థవంతంగా

# బోర్డు సభ్యులు పనిచేయాలి



జెసి టి. నిశాంతి.

**అమలాపురం-నవభూమి :**జిల్లాలో నూతనంగా ఏర్పడిన కార్యకలాపాలు వర్ణి కమిటీ కార్యదర్శిగా నిర్వహించాలి అమలాపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ కార్యకలాపాలు సమర్ధవంతం గా పారదర్శకంగా నిర్వహించేందుకు బోర్డు కమిటీ సభ్యులు సమన్వయంతో . పనిచేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు అము డా ఉపాధ్యక్షులు టి. నిషా%శీ%తి సూచించారు. సోమవారం స్థానిక అముడా కార్యాలయము నందు అముడా అధ్య క్షుడు అల్లాడ స్వామి నాయుడు అధ్యక్షతన బోర్డు సభ్యులతో ప్రప్రథ మంగా సమావేశాన్ని నిర్వహించి బోర్డు కార్యకలాపాల తీరు గూర్చి చర్చించి ప్రతిపాద నలపై పలు తీర్మానాలకు ఆమోదించారు. ఈ సంద ర్భంగా ఉపాధ్యక్షులు మాట్లాడుతూ అముడా అథారిటీ ఏర్పడిన తర్వాత కార్యాలయం జీవో నెంబర్ 35 ప్రకారం ఎస్టాబ్లిష్మెంట్, ఫర్నిచర్, అథారిటీకి సంబంధించిన నిబంధనలు గూర్చి కార్యనిర్వహక కమిటీ ఏర్పాటు, కమిటీ విధి విధానాలు గూర్చి సభ్యులకు వివరించారు. అముడా పరిధిలో భవన నిర్మాణ అనుమతులు ఫీజులు నిర్ణయం, లేఅవుట్లు భవనాలు అనుమతులు కార్యాలయానికి సంబం ధించిన అంశాలకు సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులు, లోగో డిజై నింగ్, పంచాయితీ నుండి డెవలప్మెంట్ చార్జీలు ఆన్లైన్లో వసూలు చేయు సాఫ్ట్వేర్ గురించి, 300 గజాలు పైబడిన అను మతులన్నింటినీ అముడా పరిధిలోనే ఇచ్చేందుకు సాఫ్ట్వేర్ ఏర్పాటు గురించి వివరించారు. ప్రస్తుతం అద్దెభవనంలో అముడా కార్యాలయం కొనసాగు తోందన్నారు. ప్రస్తుతం అముడా పరిధిలో మూడు అసెంబ్లీ నియోజకవర్గాలు మాత్రమే ఉన్నాయని మిగిలినవి ,పరిధిలో ఉన్నాయని జిల్లా అంతటిని యూనిట్ గా చేసే విధముగా అముడా పరిధిలోకి తీసుకురావడానికి ప్రతిపాదించామన్నారు. జిల్లాలో ప్రభుత్వ భూములు ఉపయోగ పడేవి ఏమైనా ఉన్న యెడల అముడాకు అప్పగించాలని జిల్లా యంత్రాంగాన్ని కోరుతూ బోర్డు తీర్మానించిందన్నా రు. అముడా పరిధిలో ఇంజనీరింగ్, ఎస్టేట్ వింగ్ అకౌంటింగ్ విభాగాలను ఏర్పాటుకు ప్రభుత్వం ద్వారా ఏర్పాటుకు బోర్డు ప్రతిపాదించిందన్నారు. .ఈ కార్యక్రమంలో సభ్యులను ఉద్దేశించి అమ్ముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు అముడా అభివృద్ధి కి సభ్యులందరు తమ విభాగాలకు సంబంధిం చిన సూచనలు, సలహాలు ఇవ్వాలని కోరారు ఈ కార్యక్రమంలో. బోర్డు సభ్యులు ట్రాన్స్కో ఎస్.ఈ. ఎస్ రాజబాబు, జిల్లా కాలుష్య నియంత్రణ మండలి ఈ ఈ శంకర్ రావు, రహదారులు భవనాల శాఖ ఎస్.ఈ. బి రాము, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ పీకే పీ ప్రసాద్, ప్లానింగ్ అధికారి ఎ.సత్యమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# సత్యదేవుడి కల్యాణం చూడగ రారండి!



**అన్నవరం-నవభూమి :** అన్నవరం సత్యదేవుడి దివ్యకల్యాణోత్సవాలు బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి. స్వామి వార్షిక కల్యాణోత్సవాలు ప్రతి ఏటా వైశాఖశుద్ధ దశమి నుంచి వైశాఖ బహుళపాఢ్యమి వరకు జరుగుతాయి. విశ్వావసు నామసంవత్సరంలో ఉత్సవాలు 7న స్వామి, అమ్మవార్లను పెండ్లికుమారుడు, పెండ్లికుమార్తెలను చేయడంతో ప్రారంభమై 13వ తేదీ రాత్రి శ్రీపుష్పయాగ మహోత్సవంతో ముగుస్తాయి. దివ్యకల్యాణం 8న రాత్రి అంగరంగ వైభవంగా జరగనుంది. స్వామి కల్యాణోత్సవానికి అధికారులు ఏర్పా ట్లు చేస్తున్నారు. ఆలయ ప్రాకారం, గోపురాలకు రంగులు వేస్తున్నారు. స్వామివారి సన్నిధిలో జరిగే వేడుకల్లో వార్షిక కల్యాణోత్సవాలకు ప్రాధాన్యం ఉంది. రాష్ట్రం నలుమూలల నుంచి దివ్యకల్యాణం తిలకించేందుకు వేలాదిగా రత్నగిరికి తరలివస్తారు. ఇప్పటికే పలువురు ప్రముఖులకు ఆహ్వాన పత్రికలను అం దజేశారు.వారం రోజులు కొండపై వైదిక కార్యక్రమాలతో పాటు కొండదిగువున గ్రామోత్సవాలు (వివిధ వాహనసేవలు) నిర్వహిస్తారు. దివ్యకల్యాణోత్సవాలకు పెండ్లిపెద్దలుగా క్షేత్రపాలకులైన సీతారాములు వ్యవహరిస్తారు. వారం రోజులు ఆర్జితసేవ నిత్యకల్యాణం తా త్కాలికంగా నిలుపుదల చేస్తారు. ఉత్సవాలకు బడ్జెట్‌లో రూ.50 లక్షలు కేటాయించారు.షెడ్యూల్ ఇలా..ఫ తొలిరోజు 7వ తేదీ సాయంత్రం 4 గంటలకు అనివేటి మండపంలో స్వామి, అమ్మవార్లను పెండ్లి కుమారుడు, పెండ్లి కుమార్తెలుగా చేస్తారు. రాత్రి 7గంటలకు ఎదుర్కోలు ఉత్సవం నిర్వహిస్తారు. రాత్రి 9 గంటలకు సీతారాములను వెండి ఆంజనేయ వాహనంపై ఊరేగిస్తారు.ఫ రెండోరోజున రాత్రి 9 గంటలకు స్వామి, అమ్మవార్ల దివ్యకల్యాణం.సత్యదేవుడిని వెండి గజవాహంపై, అమ్మవారిని వెండి గరుడ వాహనంపై పెండ్లి పెద్దలైన సీతారాములను వెండి పల్లకిలో ఊరేగిస్తారు. మూడో రోజు సాయంత్రం 6.30 గంట లకు నవదంపతులకు అరుంధతీ నక్షత్రదర్శన కార్యక్రమం జరుగుతుంది. రాత్రి 9 గంటలకు కొండదిగువున రావణబ్రహ్మ వాహనంపై గ్రామోత్సవం జరగనుంది. నాలుగోరోజున మధ్యాహ్నం 2.30 గం టలకు పండిత సదస్యం ఉంటుంది. పం డితులు సత్యదేవుడి సన్నిధికి విచ్చేసి నూతన దంపతుల సమక్షంలో తమ పాండిత్యాన్ని ప్రదర్శిస్తారు.రాత్రి 9గంటలకు పొన్నవాహనంపై గ్రామోత్సవం.ఐదోరోజు నూతన దంపతులైన సత్యదేవుడు,అనంతలక్ష్మి అమ్మవార్లను మధ్యా హ్నం 2.30 గంటలకు దేవస్థానం ఉద్యా నవనానికి తీసుకువచ్చి వనవిహార మహోత్సవం చేపడతారు. సాయంత్రం 4 గంటలకు పెద్దరథంపై గ్రామోత్సవంఆరో రోజున ఉదయం 5 గంటలకు శేషహోమాలు, కోట్నాలు నిర్వహించి పండితులుఅమ్మవారితో గౌరీపూజ చేయిస్తారు. ఉదయం 9 గంటలకు పంపా సరోవరంలో చక్రస్నానం నిర్వహిస్తారు..చివరి రోజున రాత్రి 8 గంటలకు నిత్యకల్యాణమండపంలో శ్రీపుష్పయాగం నిర్వహిస్తారు. వివిధ సుగంధభరిత పుష్పాలతో, స్వామి,అమ్మవార్లను అర్చించి విశేష పదార్థాలను నివేదిస్తారు. కార్యక్రమానికి హాజరైన దంపతులకు దంపతీ తాంబూలాలు, మహిళలకు రవికలను ఉచి తంగా అందజేస్తారు.

# గాలివాన బీభత్సం



**తిరుపతి-నవభూమి :** జిల్లాలో పలుచోట్ల ఆదివారం గాలివాన బీభత్సం సృష్టించింది. తిరుపతిలో దాదాపు రెండు గంటల పాటు వణికించింది. ఈదురు గాలులకు పలు చెట్లు నేలకొరిగాయి. హోర్డింగులు, ఫ్లెక్సీలు కూలాయి. పలుచోట్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. ఈదురుగాలులతో పాటు ఓ మోస్తరు వర్షం కురవడంతో రోడ్లపై వర్షపు నీరు పొంగి పొర్లాయి. దాదాపు రెండు గంటలపాటు వాహనదారులు రోడ్లపైకి వచ్చేందుకు భయపడ్డారు. నాయుడుపేట, గూడూరులో ఉరుములతో కూడిన వర్షం పడింది. ఈక్రమంలో పడిన పిడుగులకు నాయుడుపేట, ఓజిలి, చిల్లకూరు మండలాల్లో ముగ్గురు మృతిచెందారు. రేణిగుంట రైల్వే స్టేషన్, ఆర్టీసీ బస్టాండు సమీపంలో వర్షపు నీరుతో పాటు మురుగునీరు రోడ్డుపైకి రావడంతో యాత్రికులు, వాహనదారులు ఇబ్బంది పడ్డారు. పలు గ్రామాల్లో ఈదురు గాలులకు మామిడి కాయలు నేలరాలడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.తిరుపతిలో విరిగిన వందేళ్ల వృక్షంతిరుపతి తాతయ్యగుంట గంగమ్మ ఆలయ సమీపంలో వందేళ్ల నాటి వృక్షం ఈదురుగాలులకు సగ భాగం విరిగి రోడ్డుకు అడ్డంగా పడిపోయింది. ఆ సమయంలో అక్కడే ఉన్న ఓ ఆటో డ్రైవర్‌కు చిన్నపాటి గాయాలయ్యాయి. కర్నాల వీధిలో మరో చెట్టు నేలకొరిగింది,. సాయినగర్‌లో చెట్టుకొమ్మ విరిగి పడడంతో ఆటో ధ్వంసమైంది. ధ్వంసమైంది. వేర్వేరు చోట్ల చెట్లు పడి ఓ కారు, జీపు, రెండు బైకులు దెబ్బతిన్నాయి.విద్యుత్తు సరఫరాకు అంతరాయంగాలులకు పలు కరెంటు స్తంభాలు నేలకొరిగాయి. పలుచోట్ల చెట్లు, ఫ్లెక్సీలు విరిగి కరెంటు తీగలపై పడ్డాయి. ఈ ఘటనలతో విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడింది. విద్యుత్తు శాఖ అధికారులు స్పందించి త్వరితగతిన సరఫరాను పునరుద్ధరించారు. ఇక, తిరుపతి రూరల్ మండలం చిగురువాడ పంచాయతీలో ఈదురుగాలుల కారణంగా ట్రాన్స్‌ఫార్మర్‌పై చెట్టుకూలింది. ఇక్కడ మరమ్మతులు చేయడానికి వెళ్లిన సచివాలయ జేఎల్ఎం మురళి గాయపడగా, ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. కేవీబీపురంలో విద్యుత్ సబ్ స్టేషన్‌పై చెట్టు కూలడంతో సరఫరా ఆగింది. ఇలా.. వర్షం కారణంగా తిరుపతి నగరంలో పలుచోట్ల చెట్లకొమ్మలు విరిగిపడి విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. కార్పొరేషన్, ఎస్పీడీసీఎల్ అధికారులు రంగప్రవేశం చేసి సాయంత్రానికి సమస్యలను పరిష్కరించారు.జాతర వాన అంటూ..ప్రతిసారి తిరుపతి గంగజాతర చాటుకు ముందు చిన్నపాటి గాలులతో కూడిన వర్షం పడుతుందని స్థానికులు చెబుతుంటారు. ఈ క్రమంలో గంగజాతరకు మంగళవారం జరగనున్న చాటింపునకు ముందు వర్షం పడడంపై జాతరవానగా భక్తులు విశ్వసిస్తున్నారు. జాతర మొదలవ్వబోతుందన్న సంకేతాన్ని గాలివాన ద్వారా వచ్చిందని, వర్షంతో నగరం చల్లబడిందని సోషల్ మీడియాలో అమ్మవారి భక్తులు పోస్టులు పెడుతున్నారు.బదుగులపై 'పిడుగు'వద్దిగుంట కండ్రిగలో వ్యవసాయ కూలీ మృతి నాయుడుపేట మండలం వద్దిగుంట కండ్రిగ గ్రామంలో వరినాట్లు వేయడానికి వ్యవసాయ కూలీ ఆనాల భాస్కర్(50) వెళ్లారు. ఒక్కసారిగా ఉరుములు మెరుపులతో భారీ వర్షం రావడంతో సమీపంలోని చెట్టుకిందకు చేరారు. అదే సమయంలో పిడుగుపడడంతో అక్కడికక్కడే కుప్పకూలారు. స్థానికులు ఆయన్ను నాయుడుపేటలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు.బాతుల కాపరి మృతిచిల్లకూరు మండలం కాకువారిపాళెం సమీపంలోని పొలాల్లో ఆదివారం పిడుగుపడి బాతుల కాపరి మునీంద్ర (30) మృతిచెందారు. వాకాడు మండలం బాలిరెడ్డిపాళేనికి చెందిన ఈయన కాకువారిపాళెం సమీపంలోని పొలాల్లో బాతులు మేపుతుండగా ఈ ప్రమాదం జరిగింది. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గూడూరు ఏరియా ఆస్పత్రికి తరలించారు.తాటికాయలు తీసుకొస్తుండగా..ఓజిలి మండలం గ్రద్దగుంట పంచాయతీ గొల్లపాళేనికి చెందిన మారుబోయిన కార్తీక్ (12) తాటికాయులు తీసుస్తుండగా పిడుగుపాటుకు గురై మృతి చెందాడు. నాయుడుపేటలో ఏడో తరగతి చదువుతున్న ఇతడు, వేసవి సెలవుల్లో ఇంటికొచ్చాడు. మరో బాలుడితో కలిసి ఆదివారం సమీప పొలాల్లో తాటికాయల కోసం వెళ్లాడు. కార్తీక్ బాబాయి వారికి తాటికాయలు కొట్టించి.. వర్షం వస్తుండటంతో ఇంటికి పంపేశారు. ఇంటికి సమీపానికి వచ్చేసరికి జల్లులతో పాటు పిడుగు పడటంతో కార్తీక్ అక్కడికక్కడే మృతి చెందాడు. పక్కనే ఉన్న మరో బాలుడు స్పృహ తప్పి పడిపోయాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పోలీసులు నాయుడుపేటకు తరలించారు.

## సాగునీటి చెరువులను ఆక్రమణలకు గురికాకుండా చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి



**బాపట్ల-నవభూమి :**జిల్లాలో సాగునీటి చెరువులను ఆక్రమణలకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అధికారులను ఆదేశించారు.సోమవారం స్థానిక కలెక్టరేట్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సాగునీరు,త్రాగునీటి చెరువులు ఆక్రమణల గురైతున్నట్లు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాలో అర్జీలు పెద్ద ఎత్తున వస్తున్నాయన్నారు.జిల్లాలో సాగునీటి త్రాగునీటి చెరువులు అన్యాక్రాంతం కాకుండా రెవెన్యూ,ఇరిగేషన్ , పంచాయతీరాజ్ శాఖ అధికారులు సర్వే శాఖ అధికారులు సంయుక్తంగా సర్వే చేపట్టి గ్రామ పెద్దల సమక్షంలో హద్దులు ఏర్పాటు చేయాలని ఆయన చెప్పారు.చెరువులకు హద్దులు నిర్ణయించిన తర్వాత బయో ఫెన్సింగ్ ఏర్పాటు చేయడానికి జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టాలని ఆయన చెప్పారు.జిల్లాలో వ్యవసాయ సీజన్ ముగిసినందున రైతుల నుండి నీటి పన్ను వసూలు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.నీటి పన్ను వారం రోజుల్లో నూరు శాతం వసూలు చేపట్టాలని ఆయన అధికారులకు సూచించారు.జిల్లాలో గృహ నిర్మాణశాఖ ద్వారా గృహాలు నిర్మించుకునే లబ్ధిదారులకు పొజిషన్ సర్టిఫికెట్,కులము,ఆదాయము సర్టిఫికెట్లను తహసీల్దార్లు,వెంటనే ఇవ్వాలని ఆయన చెప్పారు.జిల్లాలో పి4 పథకాన్ని అమలు చేయడానికి ప్రతి మండలానికి 200 మంది మార్గ దర్శకులను ఎంపిక చేయాలని ఆయన అధికారులకు చెప్పారు.మున్సిపాలి టీల్లో 500వంతున ఎంపిక చేయాలని ఆయన సూచించారు.బంగారు కుటుంబాలను 10 చొప్పున అధికారులు దత్తత చేసుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర్‌గౌడ్,బాపట్ల రెవిన్యూ డివిజనల్ అధికారి గ్లోరియా, ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాసరావు,డిఆర్‌డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు,డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి విజయమ్మ,జిల్లామహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి రాధామాధవి,జిల్లా రవాణాశాఖ అధికారి పరంధామరెడ్డి,గృహ నిర్మాణ శాఖ అధికారి వెంకటేశ్వర్రావు,జిల్లా విద్యాశాఖ అధికారి పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం కొండంత భరోసా

### ఎమ్మెల్యే దేవ వరప్రసాద్






**అమలాపురం .మే 5.నవభూమి:** సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు ఒక వరంలాంటిదని రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం మలికిపురం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు. 25 మందికి బాధిత కుటుంబాలకు 19.10 లక్షలు రూ.లు సీఎం రిలీఫ్ ఫండ్ క్రింద మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం కొండంత భరోసానిస్తోందన్నారు. ఈ 11 నెలల కాలంలో 231 మంది బాధితుల కుటుంబాలకు. 2.21 కోట్లు బాధితులకు అందజేయడం జరిగిందని. పేదల ఆరోగ్య సమస్యలను పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజలవెన్నంటి ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం గురించి ఆలోచించే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు ప్రజా సంక్షేమం కోసమే పనిచేస్తున్నారని వారికి ఎల్లప్పుడు ప్రజలందరూ ఆశీస్సులు అందించాలని ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ కోరారు. ఈ కార్యక్రమంలో డెల్టా చైర్మన్ గుబ్బల శ్రీనివాస్. జనసేన రాష్ట్ర నాయకులు దిరిశాల బాలాజీ.. ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## తాండ్రకు అభినందనలు



**బాపట్ల-నవభూమి :** సమర్థవంతమైన ప్రజాప్ర తినిధిగా మండల, నియోజకవర్గ స్థాయిలలో రాణిస్తూ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘానికే అధ్యక్షులుగా విజయం సాధించటం ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు యొక్క గొప్పదనం అని బాపట్ల నియోజకవర్గం కర్లపాలెం మండలం లోని కర్లపాలెం -2 ఎంపీటీసీ సభ్యులు షేక్ ఆసిఫ్ చింతాయపాలెం ఎంపీటీసీ సభ్యులు రాతంశెట్టి లక్ష్మణ లు కొనియాడారు. ప్రజాప్రతినిధిగా ఏదైనా కార్యాన్ని సాధించటంలో ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు కు ఉన్న పట్టుదల, నీతి నిజాయితీ కూడిన నిబద్ధతే ఆయన విజయాలకు పునాదులు అని తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. కష్టాలకు ఎదురొడ్డి నిలబడగలిగి, అన్యాయాలను అక్రమాలను ప్రశ్నించే నేటి తరం గొంతుక తాండ్ర సాంబశివరావు అని తెలియ జేశారు. మాతోటి సాటి ఎంపీటీసీ గా కొనసాగుతూ, మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గా తాండ్ర సాంబశివరావు ఎన్నుకోబడటం సంతోష దాయకం అని కొనియాడి, దుశ్శాలువా, పూలమాల తో సన్మానించి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఎంపీటీసీలు ఆసిఫ్ , లక్ష్మణ లకు రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు ధన్యవాదాలు తెలిపారు.

